ఏపీ ఈసెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

ఎచ్చెర్ల, ఆగస్టు1: పాలిటెక్నిక్ డిప్లొమోలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలకు సంబంధించి ఏపీ ఈసెట్-2024 తుది విడత వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 3లోగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలి. 2 నుంచి 4 వరకు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేసి, ఆప్షన్లను నమోదు చేసుకోవాలి. 5న ఆప్షన్లలో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు. 8న సీట్లు కేటాయిస్తారు. 9 నుంచి 13వ తేదీలోగా విద్యార్థులు ఆయా కళాశాలల్లో రిపోర్ట్ కావాలి. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.1200, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు రూ.600 రుసుం చెల్లించాలని సహాయ కేంద్రం సమన్వయకర్త జి.దామోదరరావు పేర్కొన్నారు.

పింఛన్ల సందడి

- తెల్లవారుజాము నుంచే పంపిణీ
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించిన ఎమ్మెల్యేలు, సచివాలయ సిబ్బంది



టెక్కలి కంద్రవీధిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

జిల్లాలో గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ సందడిగా జరిగింది. వేకువజాము నుంచే ఎమ్మెల్యేలు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ల సొమ్మును అందించారు. దీంతో గ్రామాలు, పట్టణాల్లో పండగ వాతావరణం నెలకొంది. టెక్కలి కంద్రవీధిలో మంత్రి అచ్చెన్నాయుడు, పలాస 25వ వార్డులో ఎమ్మెల్యే గౌతు శిరీష, పాతపట్నం మండలం బూరగాంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, జలుమూరు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ, జి.సిగడాం మండలం ఆనందపురంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, శ్రీకాకుళం నగరంలో ఎమ్మెల్యే గొండు శంకర్, పొందూరు మండలం కనిమెట్ట గ్రామంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ పింఛన్లు పంపిణీ చేశారు.



అరసవల్లి: శ్రీకాకుళం నగరంలో పింఛన్లు ఇస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్



పలాస: 25వ వార్డులో వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష



జి.సిగడాం: ఆనందపురంలో పింఛనుదారులతో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు



జలుమూరు ఎస్సీ కాలనీలో పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ



పొందూరు: కనిమెట్ట గ్రామంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్



పాతపట్నం: బూరగాంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

సమస్యలు నేనే వచ్చి తెలుసుకుంటా..

- పింఛన్ల పంపిణీలో మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి, ఆగస్టు 1: 'మీ బాగోగులు మావి. టెక్కలిలో ప్రతి ప్రాంతంపై నాకు అవగాహన ఉంది. సమస్యలు మీరు చెప్పొద్దు.. నేనే వచ్చి తెలుసుకుంటానని' రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం మేజర్‌పంచాయతీ కండవీధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టెక్కలిలో అభివృద్ధి శాశ్వతంగా గుర్తుండి పోయేటట్లు చేస్తానని, కంద్రవీధి రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. 282 కుటుంబాలకు మోడల్ హౌసింగ్ ఇళ్ల కాలనీ, డ్రైనేజ్, సీసీ రోడ్లు సౌకర్యం అందేటట్లు చూస్తానన్నారు. మత్స్యకారులకు సంబంధించి శ్మశానవాటిక సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అవసరమైన చేపలు, వలలు అందజేస్తామన్నారు. ఇప్పటికే 217 జీవోను రద్దు చేసినట్లు తెలిపారు.

సహజ వనరులను దోపిడీ చేశారు..

వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఉన్న సహజవనరులన్నీ దోపిడీకి గురయ్యాయని, నాశిరకం మద్యం అమ్మకాలతో పాటు భూములు, ఇసుక, గనులు దోచేశారని మంత్రి అచ్చెన్న అన్నారు. అందుకే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేశారన్నారు. తాము పెట్టిన అన్న క్యాంటీన్లను జగన్ ఎత్తివేశారన్నారు. ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో వంద అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. అర్హతలు లేని వారు కూడా గతంలో సదరం ద్వారా దొంగ సర్టిఫికెట్లు పొందారని, వీటిపై ప్రభుత్వం దర్యాప్తు చేస్తుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతు మెడకు ఉరితాడని, అందుకే దీన్ని రద్దుచేశామన్నారు. జగన్ పచ్చి మోసకారి అని, అబద్ధపు ప్రచారాల్లో దిట్టని విమర్శించారు. ఎన్నికల వేళ పింఛన్ల పంపిణీలో పింఛన్‌దారులకు అనేక ఇక్కట్లకు గురిచేశారని, తమ ప్రభుత్వం మొదటిరోజే ఉదయం 10గంటలకే జిల్లాలో 85శాతం పంపిణీ చేసిందని తెలిపారు. ఇన్‌చార్జి పీడీ నరేష్, ఆర్డీవో బొమ్మాళి సుదర్శన్‌దొర, మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి, కింజరాపు హరిప్రసాద్, సుందరమ్మ, లవకుమార్, కామేసు, మామిడి రాము, లాడి శ్రీనివాస్, తంగుడు విష్ణు, జామి నర్సింహమూర్తి, మల్లిపెద్ది మధు, ప్రీతీష్ ప్రసాద్‌రెడ్డి, పోలాకి షణ్ముఖరావు, గుజ్జారు సత్యం తదితరులు ఉన్నారు.

బడిలో మోగిన ఎన్నిక గంట

- ఎస్ఎంసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- 8న ఎన్నికలు

రణస్థలం/నరసన్నపేట, ఆగస్టు 1: ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల గంట మోగింది. పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ వెలువడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో తల్లిదండ్రుల కమిటీల పేరిట ఈ ఎన్నికలు నిర్వహించారు. 2021 సెప్టెంబరులో ఏర్పాటైన ఈ కమిటీల గడువు గతనెల 31తో ముగిసింది. దీంతో వీటిని పాఠశాల యాజమాన్య కమిటీలుగా పేరు మారుస్తూ ఎన్నికలు నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 8న సమగ్రా శిక్ష అభియాన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది.



నరసన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నోటిఫికేషన్‌ను అంటిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

మార్గదర్శకాలివే..

జిల్లాలో 1,733 ప్రాథమిక, 307 ప్రాథమికోన్నత, 290 ఉన్నత పాఠశాలలు జిల్లా పరిషత్ అధీనంలో ఉన్నాయి. మున్సిపాలిటీల్లో 65 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అలాగే, ప్రభుత్వ యాజమాన్యంలో 9 ప్రాథమిక, ఒక యూపీ, 23 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 2,449 పాఠశాలలు జిల్లాలో నడుస్తోన్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో కమిటీలను పునర్నిర్మించాలి. కనీసం 50 శాతం తల్లిదండ్రుల తోనే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. తరగతుల వారీగా ఎన్నికలు ఉంటాయి. ఆ తరగతిలో తల్లిదండ్రుల హాజరును కోరంగా తీసుకుంటారు. ఎన్నికలకు అయ్యే ఖర్చును మిశ్రమ పాఠశాల గ్రాంట్ల నుంచి చెల్లిస్తారు. హెచ్ఎం లేని పాఠశాలల్లో ఇన్‌చార్జి హెచ్ఎం ఎన్నిక నిర్వహిస్తారు. జీపీఎస్ పాఠశాలల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న సీఆర్‌టీఎస్ కన్వీనర్‌గా వ్యవహరించవచ్చు. తల్లిదండ్రుల్లో ఒకరు మాత్రమే ఓటువేసేందుకు అర్హులు. వివిధ తరగతుల్లో పిల్లలు ఉంటే అన్నిచోట్ల ఎన్నికల్లో పాల్గొనవచ్చు. ఇలా ఎన్నికైన సభ్యుల్లో ఒకరు ఛైర్మన్, మరొక వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. చేతులు చూపించడం, నోటితో చెప్పడం వంటి పద్ధతులతో వీరిని ఎన్నుకున్నారు. అసాధారణ పరిస్థితుల్లో మాత్రం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తారు. రాజకీయ జోక్యం ఉండకూడదు. ఎన్నికలకు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదుచేసే అవకాశం ఉంటుంది. గ్రామ కార్యదర్శి, రెవెన్యూ కార్యదర్శి, సహాయకుడు ఎన్నికల ప్రక్రియలో పరిశీలకులుగా పాల్గొనే వెసులుబాటు కల్పించారు. ప్రభుత్వం జారీచేసిన ఎటువంటి గుర్తింపుకార్డు అయిన చూపించి ఓటు వేయవచ్చు.

షెడ్యూల్ ఇదే..

ఈ నెల 1న ఓటరు జాబితాను ప్రదర్శిస్తారు. 5న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ఫిర్యాదులపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. 8న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్యలో సభ్యులను ఎన్నుకోవాలి. 1.30 గంటలకు ఛైర్మన్‌తో పాటు వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. 2 గంటలకు వారితో ప్రమాణస్వీకారం చేయించాలి. 3.30 గంటల్లోపు తొలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.

సజావుగా జరిగేనా?

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ఈసారైనా సజావుగా జరిగేనా అన్న సందేహాలు అందరిలో నెలకొన్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన నాయకులు తమ వర్గానికి చెందిన వారినే ఛైర్మన్, సభ్యులుగా ఉండేలా పావులు కదిపేవారు. ఎన్నికల సందర్భంగా చాలాచోట్ల విధ్వంసాలకు పాల్పడేవారు. అప్పట్లో పాఠశాలల్లో నాడు-నేడు పనులు చేపట్టేందుకు వైసీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చుపెట్టింది. ఈ పనులు చేపట్టడంలో తల్లిదండ్రుల కమిటీలదే కీలక పాత్ర. దీంతో స్కూళ్లపై ఆధిపత్యం చెలాయించేందుకు గ్రామస్థాయిలో వైసీపీ నాయకులు బడుల వ్యవహారంలో కూడా రాజకీయం చేసేవారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గతంలో జరిగిన నాడు-నేడు పనుల్లో అక్రమాలు జరిగాయని, వాటిని బయటపెడతామని ప్రకటించింది. దీంతో ఈ అక్రమాలు బయట పడకుండా ఉండేందుకు వైసీపీ నాయకులు ఎత్తుగడలు వేస్తున్నారు. ఎండీఎం, ఆయా వంటి పోస్టుల్లో తమ అనుయాయులు కొనసాగేందుకు, స్కూల్ యాజమాన్య కమిటీల్లో తమ ప్రభావం చూపేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రుల వివరాలను సేకరించి వారితో మంతనాలు జరుపుతున్నారు. అయితే, కూటమి ప్రభుత్వ హయాంలో ఎన్నికలు సజావుగా జరుగుతాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు. వీలైనంత వరకూ ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అద్దె ఎగ్గొట్టారు

- మూడేళ్ల కాలపరిమితికి స్థలాన్ని సొంతం చేసుకున్న వైసీపీ నేత
- అక్కడ హోటల్ ఏర్పాటు
- రూ.5.18 లక్షల అద్దె చెల్లించని వైనం
- నోటీసులతో సరిపెట్టిన అధికారులు

శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 1: జిల్లా కేంద్రంలోని ఏడు రోడ్ల కూడలిలో ఉన్న మున్సిపల్ స్థలంలో 2014లో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసింది. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్‌లను మూసివేసిన విషయం తెలిసిందే. దీంతో ఏడు రోడ్ల కూడలిలో ఉన్న అన్న క్యాంటీన్ స్థలంపై వైసీపీ యువజన నేత మెంటాడ స్వరూప్ కన్ను పడింది. ఇదే అదునుగా ఆ స్థలంలో వ్యాపార కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఓ రహస్య టెండర్ నిర్వాహణకు రంగం సిద్ధం చేశారు. నాటి నగరపాలక కమిషనర్ నల్లనయ్య వైసీపీ విధేయుడిగా మారి తెర వెనుక కథ నడిపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. టెండర్లు నిర్వహిస్తే కనీసం 20 మంది పాల్గొంటారు. కానీ, ఆ స్థలం స్వరూప్‌కి సొంతం చేయాలన్న లక్ష్యంతో కేవలం స్వరూప్ బంధువులైన ఇజ్జాడ శివనారాయణ, అలుగుబిల్లి జ్యోతి పేరుతో టెండర్లు వేసేలా చేశారు. ప్రతీ నెల రూ.38,500 చొప్పున అద్దె చెల్లించే విధంగా శివనారాయణ పేరుతో 2020 జూన్ 22 నుంచి 2023 ఆగస్టు 31 వరకు మూడేళ్ల కాల పరిమితితో ఆ స్థలాన్ని స్వరూప్ సొంతం చేసుకున్నారు. దీనికి కమిషనర్ సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ స్థలంలో స్వరూప్ ఓ హోటల్‌ను ఏర్పాటు చేశాడు. దీనికి సంబంధించి ప్రతీ నెల రూ.38,500 నగరపాలక సంస్థకు అద్దె చెలించాల్సి ఉంది. రెండేళ్ల పాటు బాగానే చెల్లించాడు. కానీ, 13 నెలలకు గాను రూ.5,18,980 అద్దెను చెల్లించలేదు. టెండర్ కాల పరిమితి ముగియడంతో హోటల్‌ను కూడా ఖాళీ చేశారు. కానీ 13 నెలల అద్దె మాత్రం ఎగవేశాడు. దీనిపై నాటి కమిషనర్ నల్లనయ్య చూసి చూడనట్లు వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. కేవలం నోటీసులు ఇచ్చి నగరపాలక అధికారులు చేతులు దులుపుకున్నారు. నగరపాలక సంస్థకు ఎదురుగా ఉన్న మున్సిపల్ దుకాణదారులు ఒక్క నెల అద్దె బకాయి ఉన్నా వారిపై విరుచుకుపడే నగరపాలక సిబ్బంది వైసీపీ నాయకుడి బకాయిల విషయంలో మాత్రం నోరుమెదపక పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి.



అప్పట్లో అన్నక్యాంటీన్ స్థలంలో ఏర్పాటు చేసిన హోటల్

చర్యలు తీసుకుంటాం..

ఏడురోడ్ల కూడలిలోని హోటల్ అద్దెకు సంబంధించి రూ.5,18,980 బకాయి ఉన్నది వాస్తవమే. దీనిపై ఇప్పటికే నోటీసులు ఇచ్చాం. అద్దె చెల్లించ లేదన్న విషయం నా దృష్టిలో ఉంది. టెండర్ సొంతం చేసుకున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. -చల్లా ఓబులేసు, కమిషనర్

పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కలెక్టరేట్, ఆగస్టు 1: జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి గురువారం జిల్లా పర్యాటక మండలి సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలిహుండం మాన్యుమెంట్ కోసం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శ్రీముఖలింగం ఆలయం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉందని, వారితో సమన్వయం చేసుకుని అభివృద్ధి చేస్తామని, అరసవల్లి ఆలయ అభివృద్ధికి సంబంధించి జిల్లా నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, కేంద్ర పర్యాటక శాఖ వద్ద పెండింగ్‌లో ఉందని ఆర్డీ కలెక్టర్‌కు వివరించారు. శ్రీముఖలింగం ఆలయ అభివృద్ధికి రూ.4కోట్ల రూపాయలు మంజూరు కాగా టెండర్లు పూర్తి అయినట్లు అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ తెలిపారు. అమృత పార్కును అభివృద్ధిని చేసి థర్డ్ పార్టీకి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గొట్టా బ్యారేజి వద్ద బోటింగ్ ఏర్పాటుకు పాయింట్ గుర్తించామని పర్యాటకాధికారి నారాయణరావు తెలిపారు. ఇప్పిలి వద్ద పర్యాటక అభివృద్ధి కోసం భూసర్వే చేయాలని కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు. టెంపుల్ టూరిజం, ఖాదీ వస్త్రాలు, బ్యారేజీ, మందస కోవా, మహేంద్రగిరి, తదితర ముఖ్య విషయాలను కలెక్టర్‌కు సమాచార పౌర సంబంధాల అధికారి చెన్నకేశవరావు వివరించారు. అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు చేస్తామని, పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి ఒక జాబితా తయారు చేసి అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవోలు సీహెచ్ రంగయ్య, భరత్ నాయక్, సుదర్శన దొర, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్డీ శ్రీనివాసరావు, ఇతర అధికారులు, వివిధ హోటళ్ల యజమానులు పాల్గొన్నారు. ● కోపరేటివ్ అభివృద్ధి వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డీఎల్‌ఈఈ, డీసీడీసీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మంజూరైన గొడౌన్లు, వాటి ప్రస్తుత పరిస్థితి, పురోగతిపై చర్చించారు. జాయింట్ రిజిస్ట్రార్ ఎస్.సుబ్బారావు, వ్యవసాయ శాఖ జేడీ శ్రీధర్, డీసీసీబీ సీఈవో వరప్రసాద్, డీపీవో వేంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

అధిక వడ్డీ ఆశచూపి.. డబ్బు కాజేసి

- పలాస-కాశీబుగ్గలో ఘరానా మోసం
- రెండుచోట్ల రూ.8.50 కోట్లకు టోకరా
- ఒకరు ఎఫ్‌సీ ఉద్యోగి.. మరొకరు ప్రైవేట్ అధ్యాపకుడు
- లబోదిబోమంటున్న బాధితులు



పలాస, ఆగస్టు 1: అధిక వడ్డీ ఆశచూపి జనాల సొమ్మును కాజేశారు ఇద్దరు వ్యక్తులు. ఒకరు వ్యాపారుల నుంచి రూ.4.50 కోట్లు, మరొకరు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ.4కోట్లు అప్పుగా తీసుకొని వారికి టోకరా పెట్టారు. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. పలాస-కాశీబుగ్గలో రెండు చోట్ల జరిగిన ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ● పలాసకు చెందిన ఓ వ్యాపారి కుమారుడు ఫుడ్‌కార్పొరేషన్ గోదాములో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. జీడి వ్యాపారులు, రైస్‌మిల్లర్లతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. దీంతో అనేకమంది వ్యాపారులు ఆయనకు డబ్బును అప్పుగా ఇచ్చారు. గత రెండేళ్లుగా తీసుకున్న నగదుకు ఆయన అధికంగా వడ్డీలు చెల్లించేవాడు. దీంతో వ్యాపారులు మరింతగా డబ్బులు ఇచ్చేందుకు క్యూ కట్టారు. ఇలా రెండు నెలల వ్యవధిలో వ్యాపారుల నుంచి రూ.4.50 కోట్ల వరకూ అప్పు తీసుకుని పరారయ్యాడు. పది రోజులుగా ఆయన కనిపించకపోవడంతో వ్యాపారులకు అనుమానం వచ్చి ఫుడ్‌కార్పొరేషన్ సంస్థలో వాకబు చేశారు. ఇక్కడకు రావడం లేదని సమాచారం ఇవ్వడంతో రెండు రోజుల కిందట ఆయన ఇంటికి వెళ్లారు. అక్కడ కూడా లేకపోవడంతో ఊరు విడిచి వెళ్లిపోయినట్లు గుర్తించి లబోదిబోమంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ● కాశీబుగ్గలో ఓ కార్పొరేట్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొన్నాడు. వారి ఇళ్లకు వెళ్లి తనకు అవసరం ఉందని చెప్పి తక్కువ మొత్తంలో డబ్బులను అప్పుగా తీసుకునేవాడు. రెండు రోజుల తరువాత వారు ఊహించని విధంగా రెట్టింపు వడ్డీలు ఇచ్చేవాడు. పూర్తిగా నమ్మకం కలిగిన తరువాత రూ.వేలల్లో ఉన్న అప్పు రూ.లక్షలకు పాకింది. గడిచిన రెండేళ్లలో ఆ మొత్తం రూ.4 కోట్లకు చేరగానే ఆయన ఏకంగా ఊరు విడిచి కేరళ పరారైనట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఆ కార్పొరేట్ కళాశాలలో కూడా ఆయన వ్యవహారశైలిపై అనుమానం వచ్చి ఉద్యోగం నుంచి తొలగించినట్లు సమాచారం. ప్రస్తుతం అప్పుల బాధ నుంచి తప్పించుకోవడానికి కేరళ వెళ్లి అక్కడ నుంచి కోర్టు ద్వారా ఐపీ తీసుకొచ్చినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు.

ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో పెట్టుబడులు పెట్టి..

పలాస జీఎంఈ కాలనీకి చెందిన పలువురు ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో పెట్టుబడులు పెట్టి రూ.5 కోట్ల వరకు నష్టపోయారు. వీరిలో ఎక్కువమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులే. అయితే ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సహించిన వారు పూర్తి భరోసా ఇవ్వడంతో ఈ విషయం బయటకు పొక్కలేదు.

బాధితులు ముందుకు రావాలి..

పలాస-కాశీబుగ్గలో జరిగిన ఘరానా మోసంపై మాకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు. బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. మోసం చేసిన వ్యక్తులను పట్టుకొని నగదు రికవరీ చేసే ప్రయత్నం చేస్తాం. -విజయానంద్, సీఐ, కాశీబుగ్గ


studio green
BESTEST ENTERTAINMENT
SINGLE SCREENS
RS. 99/-
@ THE BESTEST PRICE
MULTIPLEXES
RS. 125/-
ALLU SIRISH'S
బడ్డీ
SAM ANTON
FROM TODAY
NETFLIX


నేడే బ్రహ్మాండమైన విడుదల
శివంగుడు సాయి...


VIJAYA BHASKAR KRAFT
నేడే
విడుదల
SREE KAMAL TANVI AKAANKSHA
ఉషాపరిణయం
Love is Beautiful..!
VIJAYA BHASKAR K


SRI NEELAKANTA MAHADEVA ENTERTAINMENTS LLP
PVR INOX PICTURES RELEASE
నేడే విడుదల
Average Student నాని
IN THEATRES
2
AUGUST


IN CINEMAS AUG 2
SVC RELEASE
అలనాటి రామచంద్రుడు
నేడే
విడుదల


INFINITI FILM VENTURES
IN THEATRES
AUGUST 9TH
VIJAY ANTONY
తుఫాన్
S.D.VIJAY MILTON
KAMAL BOHRA I D. LALITHA I B.PRADEEP I PANKAJ BOHRA


M3 MEDIA
MAHARSHI KONDLA PRESENTS
SINGLE SCREENS RS 99
MULTIPLEXES RS 112
You Are TRAPPED
VARUN SANDESH
విరాజీ
ప్రపంచవ్యాప్తంగా
ఆగస్టు 2న విడుదల
నేడే
విడుదల
MAHENDRA NATH KONDLA
ADHYANTH HARSHA
SABARI


MEGA BLOCKBUSTER
2ND WEEK
KALANITHI MARAN
DHANUSH
రాయన్
DHANUSH
A. R. RAHMAN
IN CINEMAS NOW

ఇదేమైనా రిఫరల్ ఆసుపత్రా?

- కుక్కకాటుకు రిఫర్ చేయడం దారుణం
- నచ్చితే పనిచేయండి.. లేదంటే వైదొలగండి
- జిల్లా కేంద్ర ఆసుపత్రి సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి, ఆగస్టు 1: ఇక్కడంతా మోనోపాలీ నడుస్తోంది.. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు.. సూపరింటెండెంట్ ఏదో వస్తారు.. మొక్కుబడిగా విధులు నిర్వహిస్తారు.. వైద్యం కోసం వచ్చిన రోగులను రిఫర్ చేస్తున్నారు.. ఇదేమైనా రిఫరల్ ఆసుపత్రా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. గురువారం జిల్లా కేంద్ర ఆసుపత్రి సలహా సంఘ సమావేశం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కుక్క కాటు వేసి ఆసుపత్రికి వచ్చినా రిఫర్ చేసేందుకు వెనుకాడడం లేదు.. అసలు మందులు లేవా? కుక్కకాటుకి డాక్టర్లు రిఫర్ చేస్తుండడానికి సిగ్గు పడాలి.. నేను మంచి చేయడానికి ఎవరికీ భయపడనం టూ వైద్యులు, సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో ఇటీవల 'ఆంధ్రజ్యోతి' జిల్లా కేంద్ర ఆసు పత్రిపై 'వైద్యులు లేరు.. మందులు లేవు' శీర్షికతో వచ్చిన కథ నాన్ని ఉటంకించారు. ఈ ఆసుపత్రికి తాను చికిత్స చేయాల్సి వచ్చిం దని, పనిచేయలేమని భావిస్తే బదిలీపై వెళ్లిపోవాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. నచ్చితే పనిచేయండి.. లేదంటే వైదొల గండి, లేదా నిర్లక్ష్యం వీడి బాధ్యతగా పని చేయాలని స్పష్టం చేశారు. ఎవరినీ ఉపేక్షించేది లేదు.. రోగులకు సేవలందించడమే లక్ష్య మని పేర్కొంటూ ఇకపై బోర్డుపై ఎవరెవరు ఏ సమయంలో విధులు నిర్వహిస్తున్నారో స్పష్టంగా రాయాలని ఆదేశించారు. ఆసుపత్రికి సంబంధించి అన్నిరకాల డెప్యుటేషన్లు రద్దు చేయాలని సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యారావుకు సూచిం చారు. ప్రసూతికి సంబంధించి ఎవరికైనా టెక్కలి ఆసుపత్రికి వెళ్లండని తాను సిఫార్సు చేసినా వద్దంటే వద్దు తాము నరసన్నపేట వెళ్లి పోతామని చెబుతున్నారంటే ఇక్కడ గైనకాలజీ విభాగం పని తీరు ఏమిటో అర్థం చేసుకోవచ్చు. గతంలో నెంబర్‌వన్‌గా ఉన్న ప్రసూతి సేవల్లో ఎందుకు వెనుకబడ్డారని సంబంధిత వైద్యులను ప్రశ్నించారు. సీటీస్కాన్ పరికరానికి అవసరమైన జనరేటర్ ఎందుకు సమకూర్చడం లేదని సంబంధిత నిర్వాహకులను ప్రశ్నించారు. ట్రామాకేర్ యూనిట్ ఎందుకు మరుగున పడిం ది, హైవేకి దగ్గరగా ఉన్న ఈ ఆసు పత్రిలో ట్రామాకేర్ సేవలు అవసరమని కనిపించడం లేదా అని సూపరింటెండెంట్‌ను ప్రశ్నించారు. ఆసు పత్రి సేవల్లో లోపం, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపి స్తోంది.. కనీస సదుపాయాలు లేవంటే విధులను ఎలా నిర్వహి స్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆసుపత్రి గేటు ఆవరణలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో మూడు చోట్ల ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేశామని, ఆసుపత్రి సేవలపై రోగులు, వారి బంధువులు ఫిర్యాదు చేయ వచ్చన్నారు. బాక్సుల తాళాలు తన వద్దే ఉంచుకుంటానని, వారానికో, పది రోజులకో ఆ బాక్సుల్లో ఉన్న ఫిర్యాదులు తానే పరిశీలించి తప్పి దాలు జరిగితే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఆసుపత్రి అభివృద్ధికి గాను పలువురు సామగ్రిని అందించేందుకు ముందుకొచ్చారు. సీలింగ్ ఫ్యాన్లు, తాగునీటి సదుపాయంతో పాటు కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా.జీవీ రాజ్యలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి, కింజరాపు హరిప్రసాద్, పినకాన అజయ్‌కుమార్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ కణితి కిరణకుమార్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి చంద్రబాబు: శిరీష

పలాస/పలాస రూరల్: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం పట్టణంలోని 25వ వార్డుతో పాటు పలాస మండలం రెంటికోట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. పింఛన్ల పంపిణీపై ప్రతిపక్షాలు విష ప్రచారం చేసినా రాష్ట్రంలో ఎక్కడా ఆగకుండా లబ్ధి దారులకు పింఛన్లను అందిస్తున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, గాలి కృష్ణారావు, లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, డొక్కరి శంకర్, తులసి, టంకాల రవిశంకర్‌గుప్తా, పీరికట్ల విఠల్, టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు కుత్తుమ లక్ష్మణ్ కుమార్, ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు పాల్గొన్నారు. ● **హరిపురం:** ఎన్టీఆర్ భరోసా పింఛను పథకంతో పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల కళ్లల్లో వెలుగులు నింపుతున్నాయని టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు కలమట వెంకట రమణ అన్నారు. హరిపురంలో ఎమ్మెల్యే గౌతు శిరీషాతో కలిసి పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బావన దుర్యోధన, బైరి శెట్టి గున్నయ్య, దాసరి తాతారావు, పుల్లా వాసుదేవు, వైకుంఠరావు, నవీన్, మండల లచ్చయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


రెంటికోట గ్రామంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

లబ్ధిదారుల్లో వెలుగులు: ఎంజీఆర్


ఎల్ఎన్‌పేట: లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం/ ఎల్ఎన్‌పేట/ మెళియాపుట్టి/ హిరమండలం/ కొత్తూరు: ఎన్టీఆర్ భరోసాతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. గురువారం పాతపట్నం, ఎల్ఎన్‌పేట, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు మండలాల్లో పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం త్వరితగతిన పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ పి.బుచ్చిబాబు, టీడీపీ నేతలు పైల బాబ్జీ, ఎం.మనోహర్ నాయుడు, కె.కృష్ణమాచారి, వి.ఆనందరావు, సలాన మోహనరావు, రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, టి.తిరుపతిరావు, దారుపు ఢిల్లీశ్వరరావు, చెట్టు శ్రీనివాసరావు, గోళ్ల సింహాచలం, యాళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతికి రూ.50 వేల విరాళం

మెళియాపుట్టి: అమరావతి రాజధాని నిర్మాణానికి మెళియాపుట్టి షిర్డీసాయి ట్రస్ట్ అధినేత కాళ్ల రామారావు, పార్వతి రూ.50 వేల విరాళాన్ని గురువారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు అందించారు. కార్యక్రమంలో ప్రసాదరావు, దున్న కూర్మారావు, రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.


జలుమూరు : సారవకోట మండలంలో పింఛను పంపిణీ చేస్తున్న కలమట, ఎమ్మెల్యే బగ్గు

అర్హులందరికీ పింఛన్లు: బగ్గు

నరసన్నపేట/జలుమూరు/పోలాకి: అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం నరసన్నపేట, జలుమూరు, సారవకోట, పోలాకి మండలాల్లోని పలు గ్రామాల్లో సామాజిక పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ఉమ్మడి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పెంపుచేసిన పింఛన్ల డబ్బులను టంచన్‌గా ఉమ్మడి ప్రభుత్వం సచివాలయ సిబ్బంది ద్వారా తెల్లారుజామునే అందజేయడం శుభపరిణామమన్నారు. త్వరలో ఇళ్లపట్టాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, అదనంగా రేషన్ సరకులు ఉమ్మడి ప్రభుత్వం పేదలకు అంద జేసే యోచనలో ఉందన్నారు. కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట రమణ, నాయకులు బైరితవిటియ్య, గొద్దు జగన్మోహన్‌రావు, రాము, వెలమల రాజేంద్రనాయుడు, ధర్మాన తేజకుమార్, బగ్గు గోవిందరావు, కత్తిరి వెంకటరమణ సురవరపు తిరుపతిరావు, నందకిషోర్, బగ్గు అర్చన, ఎంపీనాయుడు, కరుకోల రమేష్ బాబు, సూరపు నారా యణదాస్, రేణంకి కృష్ణంనాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

టెక్కలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలను మంత్రి అచ్చెన్నాయుడు గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలను మోడల్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. హైస్కూల్, కళాశాలను విభజించి జూనియర్ కళాశాలకు అవసరమైన గదులు, ఎలక్ట్రిఫికేషన్, మైదానం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రతిపాదనలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్ కుమారి, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యకు ప్రాధాన్యం: బగ్గు

నరసన్నపేట: కూటమి ప్రభుత్వం ఇంటర్ విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ ఒక్కరు చదివేలా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు శిమ్మ చంద్రశేఖర్, ఉణ్న వెంకటేశ్వరరావు, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు, పీస కృష్ణ, ప్రిన్సిపాల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ● సామాజిక ఆసుపత్రిలో 24 గంటలు వైద్యసేవలను అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. గురువారం స్థానిక వంద పడకల ఆసుపత్రిలో డైట్ పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ జయశ్రీ, వైద్యులు బీవీ రమణ, సుధారాణి, క్రాంతి, ఏవో ఏబీపీవీ రమణమూర్తి, టీడీపీ నాయకులు ముద్దాడ బాలభూపాలనాయుడు, శిమ్మ జగన్నాథం తదతరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి కృషి: శిరీష

వజ్రపుకొత్తూరు: విద్యతోపాటు విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం అక్కుపల్లి బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ జి.ప్రశాంతిని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు బైపల్లిలో పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాల, డీటీ గిరి, టీడీపీ మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, నాయకులు విఠల్, తెప్పల చాణుక్య బొంపల్లి శివ, పాఠశాల కమిటీ చైర్మన్ రూప తదితరులు పాల్గొన్నారు. ● **మందస:** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచాలని ఎమ్మెల్యే గౌతు శిరీష సూచించారు. మందస జూనియర్ కళాశాలలో గురువారం ఆమె విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేపట్టారు ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బడే తేజేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పింఛన్ పంపిణీ


కాశీబుగ్గ, శ్రీకాకుళంలో పింఛన్ అందిస్తున్న సిబ్బంది

పలాసరూరల్: మోదుగులపుట్టికి చెందిన పెన్షన్ లబ్ధిదారు మద్దిల మహాలక్ష్మి అనారోగ్యంతో కాశీబుగ్గలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తుండడంతో గురువారం పెన్షన్‌ను ఆసుపత్రిలో సచివాలయం అధికారులు, నియోజకవర్గ రైతుసంఘ అధ్యక్షుడు అవుగాన షణ్ముఖరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ● **నరసన్నపేట:** స్థానిక మార్కెట్ వీధికి చెందిన పైడిశెట్టి గోపాలం అనారోగ్యంతో శ్రీకాకుళంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఐసీడీఎస్ ఉద్యోగి భవానీ శంకర్ ఆసుపత్రికి వెళ్లి పింఛన్ మొత్తం రూ.4 వేలను గురువారం రాత్రి అందజేశారు. లబ్ధిదారు ఆనందం వ్యక్తంచేశారు.

సంతబొమ్మాళి మండల వాసికి అరుదైన గౌరవం

- హైకోర్టు పీపీగా మెండ లక్ష్మీనారాయణ



సంతబొమ్మాళి: చిన్నతుంగాం పంచాయితీ కృష్ణాచంద్రాపురం గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది మెండ లక్ష్మీనారాయణకు అరుదైన గౌరవం దక్కింది. ఆయనను రాష్ట్ర హైకోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ న్యాయశాఖ ఇన్‌చార్జి కార్యదర్శి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈయన హైకోర్టులో ప్రాసిక్యూషన్లు, క్రిమినల్ కేసులు, అప్పీళ్ల విచారణ తదితర కేసుల్లో వాదనలు వినిపించనున్నారు. మారుమూల గ్రామమైన కృష్ణ చంద్రపురంలో పుట్టారు. తల్లిదండ్రులు తవిటయ్య, కృష్ణమ్మలది వ్యవసాయ కుటుంబం. ఈయన 2014-19 సంవత్సరాల మధ్య హైకోర్టులో ప్రత్యేక సహాయ పీపీగా పని చేశారు. లక్ష్మీ నారాయణ పీపీగా నియామకంపై టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు,రెడ్డి అప్పన్న, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అట్టాడ రాంప్రసాద్, రెడ్డిక సాధికారిక జిల్లా కన్వీనర్ సుగ్గు స్వరూప్‌రెడ్డి తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

ముర్రుపాలతో బిడ్డకు ఆరోగ్యం

పాతపట్నం: ముర్రుపాలు తాగించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సతీమణి, సర్పంచ్ మామిడి సుదీష్ణ అన్నారు. తామర గ్రామంలో ఐసీడీఎస్ సీడీపీవో టి.విమలారాణి ఆధ్వర్యంలో గురువారం జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు పట్టాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.అనూరాధ పాల్గొన్నారు. ● **వజ్రపుకొత్తూరు:** గడూరులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు, కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు సాతుపల్లి కామేశ్వరరావు, చిన్నారుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ

నందిగాం: నందిగాం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ విద్యార్థిని నిమ్మక అక్షిత ఆత్మహత్యపై లోతైన విచారణ చేపడతామని గురుకులాల జిల్లా సమన్వయకర్త ఎన్.బాలాజీ నాయక్ అన్నారు గురువారం ఆయన విద్యాలయాల వైద్యుడు రాజేష్‌తో కలిసి గురుకులంలో పరిశీలించారు. విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రదేశం, హాస్టల్ రూంను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో చర్చించారు. పోస్టుమార్టం రిపోర్టు, తల్లిదండ్రుల వివరాలు, వారి అభ్యంతరాలను స్వీకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. పలాస ఆర్డీవో భరత్‌నాయక్ బుదవారం రాత్రి గురుకులాన్ని సందర్శించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు గురుకులాల డీసీ బాలాజీనాయక్‌తో కలిసి విద్యార్థినులు, ఉపాధ్యాయు లతో ఆత్మహత్య ఘటనపై ఆరా తీశారు. ఇతర విద్యార్థినులకు డాక్టర్ రాజేష్‌తో కౌన్సెలింగ్ ఇప్పించారు. ప్రిన్సిపాల్ బి.దమయంతి, ఎస్ఐ మహ్మద్ అమీర్ ఆలీతో చర్చించారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఆర్డీవో భరత్‌నాయక్

పిల్లలను తీసుకువెళ్లేందుకు తల్లిదండ్రులు రాక

విద్యార్థిని లిమ్మక హర్షిత ఆత్మహత్యకు పాల్పడడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇళ్లకు తీసుకు వెళ్లేందుకు గురువారం తరలివచ్చారు. కొద్ది రోజులు ఇంటికి పంపాలని, వారు బాలాజీనాయక్‌ను కోరారు. గురుకుల విద్యార్థిని ఆత్మహత్యపై బీజేపీ నాయకులు సంతాపం తెలిపారు. గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు జె.పరమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎన్.లక్ష్మీనారాయణ, లింగరాజు కామరాజు, జి.మీనా కుమార్ గురుకులాన్ని సందర్శించి ఆత్మహత్యకు సంబంధించి కారణాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

అక్షిత మృతిపై దర్యాప్తు చేపట్టాలి

కొత్తూరు: మాసింగి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని నిమ్మక అక్షిత మృతిపై దర్యాప్తు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిర్ల ప్రసాద్, గంగరాపు సింహాచలం, బీఎస్పీ పాతపట్నం నియోజకవర్గం నాయకుడు బొడ్డేపల్లి కృష్ణారావు కోరారు. గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కనీసం ముఖం చూపించకుండా పోస్టు మార్టం హడావుడిగా చేయడం ఏమిటని ప్రశ్నించారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

హిరమండలం: మర్రిగూడ ఆశ్రమ పాఠశాలను గురువారం ఎంపీడీవో స్వరూప రాణి సందర్శించారు. అక్కడ చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. 7, 9 తరగతుల విద్యార్థులు పాఠాలు చదవలేకపోతుండడాన్ని గమనించి అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యా ర్థుల చదువుపై బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కనీసం పుస్తకాల్లోని పాఠాలు కూడా చదవడం రాక పోతే ఎలా అని ప్రశ్నించారు. భోజనం, పాఠశాల ఆవరణను పరిశీలించారు. సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

దళిత, ఆదివాసీ భూ సమస్యలను పరిష్కరించాలి

నందిగాం: దళిత, ఆదివాసీ భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా దళిత మహాసభ అధ్యక్షు డు బోకర నారాయణ రావు కోరారు. ఈ మేరకు గురువారం జాయింట్ కలెక్టర్ ఫర్మద్ అహ్మద్‌ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో ఉన్న ల్యాండ్ సీలింగ్ భూ ములపై సమగ్ర విచారణ చేసి దళిత, ఆదివాసీలకు అప్పగించాలని కోరారు. జేసీ కలిసిన వారిలో కార్యదర్శులు చింతాడ శ్రీనివాస్, డి.రాము, ఎం.అప్పారావు తదితరులున్నారు.

30 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు

నరసన్నపేట: ఎన్టీఆర్ భరోసా పథకంలో పంపిణీ చేసే పింఛన్లు పంపిణీలో అలసత్వం ప్రదర్శించిన 30 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులిచ్చామని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 5.30 గంటలకు పింఛన్ ప్రారంభించాల్సి ఉండగా ఉదయం 6.30 గంటలు వరకు ప్రారంభించని అధికారులకు ఈ నోటీసులిచ్చినట్లు తెలిపారు.

జలుమూరులో 16 మందికి..

జలుమూరు: మండలంలో గురువారం నిర్వహించిన పింఛన్ల పంపిణీలో అలసత్వం వహించిన 16 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో పి.ఉమామహేశ్వరరావు తెలిపారు. పింఛన్లను తెల్లవారుజామున అందించాల్సి ఉండగా 8 గంటల తరువాత హాజరైన సిబ్బందికి కలెక్టర్ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులిచ్చామన్నారు. నోటీసులు అందుకున్న సిబ్బంది రెండు రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని పేర్కొన్నట్లు తెలిపారు.

కుక్క కాటుకు నలుగురికి గాయాలు

నరసన్నపేట: కంబకాయి గ్రామంలో గురువారం పిచ్చి కుక్క స్వైరవిహారం చేసి నలుగురిని తీవ్రంగా గాయపరిచింది. గ్రామానికి చెందిన బైరి కృష్ణారావు, అల్లు రాజబాబు, గుండ నేలమ్మ, చెట్టు సరోజనమ్మలు గాయాలబారిన పడ్డారు. వీరు చికిత్స నిమిత్తం సామాజిక ఆసుపత్రిలో చేరారు. ప్రథమ చికిత్స అందజేసి రాబీస్ టీకాలు వేశారు. కుక్కల బెడద నుంచి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థుల్లో సేవా దృక్పథం


బాలింతకు ప్రసాదం అందిస్తున్న దృశ్యం

పలాస: విద్యార్థులు చేసుకున్న పొదుపులో కొంత మొత్తంతో సేవ చేయాలనే ఉద్దేశంతో రోగులకు, యాచకులకు గురువారం పండ్లు, రొట్టెలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. రామకృష్ణాపురం సత్యసాయి విద్యావిహార్‌లోని విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి నెలా ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులు ఈ కార్యక్రమాలు చేపడుతున్నారని సంస్థ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు.

97శాతం పింఛన్ల పంపిణీ

నందిగాం: మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ గురువారం 97 శాతం జరిగింది. ప్రభుత్వ సూచనల మేరకు సచివాలయాల సిబ్బంది ద్వారా 22 సచివాలయాల పరిధిలోని 9,865 పెన్షన్లకు గాను 97 శాతం పంపిణీ పూర్తయ్యిందని ఎంపీడీవో టి.రాజారావు తెలిపారు. గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేశారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పుపై హర్షం


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నేతలు

కాశీబుగ్గ: ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పలాస మండల ఎస్సీ, ఎస్టీ, ఎంఆర్‌పీఎస్, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు కాశీబుగ్గలోని అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తీర్పు వెలువరించిన కోర్టు న్యాయ నిపుణులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మీల జోగారావు, అప్పారావు, అప్పలస్వామి, ఉర్నాన అప్పలరాజు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు హర్షణీయం

జలుమూరు (సారవకోట): ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు వాబ యోగి ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోను, రాష్ట్రంలోను వెనుకబడిన ఆదివాసీ తెగలకు ఈ తీర్పు వల్ల న్యాయం జరుగుతుందన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, పరిశ్రమల్లో ఉపాధి కల్పనలో వెనుకబడిన ఆదివాసీ తెగలకు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పు వల్ల పూర్తి న్యాయం జరుగుతుందన్నారు.

డీఎస్పీ నాగేశ్వర రెడ్డికి సత్కారం

పలాస: కాశీబుగ్గ డీఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి బదిలీ నేపథ్యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం ఆయనకు సత్కరించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతు పలాస ఎన్నికల్లో ఆయన ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. ఆమె వెంట టీడీపీ నాయకులున్నారు.

చట్టాలను కఠినంగా అమలు చేయాలి

పలాస: మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు. చిన్నారులపై అత్యాచారాలను ఖండిస్తూ.. వారికి రక్షణ కల్పించాలని కోరుతూ గురువారం విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రవి, సంఘ ప్రతి నిధులు పవన్, గుణశేఖర్, సూర్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు అండగా ఉంటాం

వజ్రపుకొత్తూరు: వ్యాపారులకు అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం పూండి వర్తక సంఘాల ప్రతినిధులు ఆమెను కలిసి అభినందించారు. పూండిని వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. వ్యాపార, వాణిజ్య కేంద్రాలు అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో పూండి టీడీపీ నాయకులు పుచ్చ ఈశ్వరరావు, కర్ని రమణ, సీపాన గోపి, దున్న రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

సంతబొమ్మాళి: దండుగోపాలపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఏటా ఒక సారి తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంఈవో జలుమూరు చిన్నవాడు కోరారు. హెచ్ఎం చైతన్య, ఆప్తాలమిక్ అధికారి దాస్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితుడు

పర్లాకిమిడి: బాలికపై అత్యాచారం కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌డీపీవో మాధవ నందా గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గజపతి జిల్లా ఆర్ ఉదయగిరి సమితి నువాలెంగా గ్రామానికి చెందిన కునాసింగ్ 2014లో అదే గ్రామానికి చెందిన బాలికపై అత్యాచారం చేసి పరారయ్యాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అప్పట్లో ఆర్.ఉదయగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు బుధవారం పర్లాకిమిడి పోలీసులకు పట్టుబడినట్లు ఆయన తెలిపారు.

ఒడిశా


మాజీ సీఎంని కలిసిన ఎమ్మెల్యే

పర్లాకిమిడి: ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి తన కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. తన కుమార్తె జన్మదినం సందర్భంగా ఆయన ఆశీ ర్వాదం తీసుకున్నారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై నవీన్‌పట్నాయక్‌తో చర్చించినట్లు తెలిపారు.

డోలా చెరువును పరిశుభ్రం చేయాలి

పర్లాకిమిడి: పట్టణ పరిధిలో డోలా చెరువును పరిశుభ్రం చేయాలని డోలా ఉత్సవాల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ స్మృతి రంజన్ ప్రధాన్‌కు కలిసి వినతి పత్రం అందజేశారు. డోలా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నామని, చెరువును బాగుచేసి వాడుకలోకి తీసుకురావాలని వారు కోరారు.

యువకుడి ఆత్మహత్య


మహేష్(ఫైల్)

శ్రీకాకుళం క్రైం/ బూర్జ: నగరంలోని దత్తాత్రేయ ఆలయ సమీపంలోని ఓ లాడ్జిలో యువకుడు ఫ్యాన్ హుక్కుకి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక ఓ లాడ్జిలో రిసెప్షనిస్ట్‌గా బూర్జ మండలం అన్నంపేటకు చెందిన కరణం మహేష్(27) పనిచేస్తున్నాడు. రెండు రోజులుగా అతడు పనికి రాకపోవడంతో యజమాని మహేష్ ఇంటికి వెళ్లి వివరాలు అడిగాడు. అక్కడకు కూడా రాకపోవడంతో తిరిగి వచ్చేశాడు. అయితే సమీపంలోని ఓ లాడ్జిలోని రెండో ఫ్లోర్‌లో కంపు కొడుతుండడంతో లాడ్జి సిబ్బంది రూమ్ తలుపులు బద్దలుగొట్టగా.. ఫ్యాన్ హుక్కుకి మహేష్ ఉరి వేసుకుని ఉన్నాడు. దీంతో సిబ్బంది టూటౌన్ పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అతడి అన్నయ్య కరణం తేజేశ్వరరావు ఫిర్యాదు మేరకు సీఐ జి.ఉమామహేశ్వరరావు కేసు నమో చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కి తరలించారు. కాగా తల్లిదండ్రులు చిన్నప్పుడు, మంగమ్మ తమ కుమారుడి మృతిపై అనుమానం వ్యక్తం చేశారు.

రైలు నుంచి జారిపడి మహిళకు గాయాలు

జలుమూరు: తిలారు రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కుతుండగా జారిపడి మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. పాతపట్నం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన బెహరా సంతోషి విశాఖపట్నం వెళ్లేందుకు తిలారు రైల్వే స్టేషన్‌లో గురువారం బరంపురం పాసింజర్ రైలు ఎక్కారు. ఈ క్రమంలో రైలు కదిలిపోవడంతో కాలుజారి పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమె కాలు నుజ్జయింది. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది చికిత్స నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ద్విచక్ర వాహనం చోరీ

టెక్కలి: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. పట్టణానికి చెందిన అవుగాన మిన్నారావు గురువారం ద్విచక్రవాహనాన్ని కాంప్లెక్స్ ఆవరణలో పార్కింగ్ చేసి ఇతర ప్రాంతానికి వెళ్లి వచ్చారు. కాంప్లెక్స్ ఆవరణలో పార్కింగ్ చేసిన వాహనం కనిపించక పోవడంతో ఆందోళన చెందుతూ వెతికినా కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సెల్‌టవర్ ఏర్పాటు చేయొద్దు


ఈవోకు వినతిపత్రం అందిస్తున్న పట్టణవాసులు

పొందూరు: నివాస ప్రాంతంలో ప్రమాదకర సెల్ టవర్‌ను ఏర్పాటు చేయొద్దని పొందూరు పట్టణ వాసులు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రం పొందూరులో లావేటివీధి సమీపంలో అమ్మవారి ఆలయం రోడ్డులో జియో సెల్ టవర్‌ను ఏర్పాటు చేయడంపై సమీప నివాస ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణ వాసులు మల్లిక బుజ్జి, గోపాల్ తదితరులు పంచాయతీ ఈవో ఎస్.రమేష్‌కు వినతిపత్రం అందించారు.

జాతీయ స్థాయి ప్రాజెక్టులో ఇప్పిలి విద్యార్థుల ప్రతిభ


పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

గుజరాతీపేట: అటల్ టింకరింగ్ మారథాన్-2024 పేరిట దేశవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో ఇప్పిలి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ విద్యార్థులు తయారు చేసిన యంటీ సలైన్ రీమైండర్ అనే ప్రాజెక్టుకు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం రావడంతో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య అభినందించారు. ఆ ప్రాజెక్టు తయారు చేయడంలో గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరితోపాటు ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులు డి.నవీన్ కుమార్, ఎస్.హాసిని, హరి సింహాద్రిలను అభినందించారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం


తల్లిపాల వారోత్సవాల ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో మీనాక్షి

అరసవల్లి: తల్లిపాలే బిడ్డకు అత్యంత శ్రేష్ఠమైనవి, ఆరోగ్యవంతమైనవని, పాలిచ్చే తల్లులకు తమ మద్దతును తెలియజేద్దామని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి పిలుపునిచ్చారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఆమె గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రతీ గ్రామంలో వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కేంద్రాల్లో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ర్యాలీని నిర్వహించి, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి కె.వెంకటరావు, డీపీఎంవో వెంకటలక్ష్మి, డెమో వెంకటేశ్వరరావు, సూర్యకళ, మోహిని, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చెక్ పోస్టు వద్ద అప్రమత్తంగా ఉండాలి


చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ మహేంద్రరెడ్డి

ఇచ్ఛాపురం: చెక్‌పోస్టు నుంచి అక్రమంగా మాదక ద్రవ్యాలు తరలిపోకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కేవీ మహేంద్రరెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం ఇచ్ఛాపురం వచ్చిన ఎస్పీ.. పురుషోత్తపురం చెక్‌పోస్టును పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఒడిసా నుంచి అక్రమంగా గంజాయి, గుట్కా, సారా వంటివి తరలిపో కుండా ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనంతరం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించి, రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ ఇమ్మా న్యుయేల్ రాజు, రూరల్ ఎస్ఐ లక్ష్మణరావు పాల్గొన్నారు.

కవిటి పోలీసు స్టేషన్‌ను..

కవిటి: కవిటి పోలీసు స్టేషన్‌ను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి గురువారం సాయంత్రం సందర్శించారు. అనంతరం స్టేషన్ పరిశీలన చేసి ఈ ప్రాంతం విశేషాలు, నేర పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు.

మూగజీవాల పట్టివేత

కంచిలి: కబేళాలకు తరలిస్తున్న వంజరాన జనార్దన్‌తోపాటు మరో ఏడుగురిని అదుపులోనికి తీసుకున్నట్టు ఎస్ఐ జి.రాజేష్ తెలిపారు. గొల్లకంచిలి పాతాళేశ్వరస్వామి దేవాలయం సమీపంలో కబేళాలకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 104 ఆవులు, దూడలను స్వాధీనం చేసుకున్నామని, వాటిని లారీలతో తరలించేందుకు తాళ్లతో బిగించి కట్టి ఉండడమే కాక, సరైన ఆహారం, నీరు కూడా పెట్టకుండా ఉన్నట్టు వచ్చిన సమాచారం మేరకు గురువారం రాత్రి వెళ్లి పట్టుకున్నట్టు తెలిపారు. వీటిని హైదరాబాదు తదితర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు తెలిపారు.

పింఛన్ల పండగ

- ఉదయం 6 గంటలకే మొదలైన పంపిణీ
- అధికారులు, నాయకులతో సందడి వాతావరణం


అరసవల్లి: కొత్తపేటలో పింఛన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ పుండ్కర్


కవిటి: కమలాయిపుట్టుగలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆర్డీవో భరత్‌నాయక్


ఇచ్ఛాపురం: 21వ వార్డులో పింఛన్ల పంపిణీ చేస్తున్న దృశ్యం


అరసవల్లి: రెండో డివిజన్‌లో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు తదితరులు


అరసవల్లి: రిమ్స్‌లో పింఛన్ అందిస్తున్న టీడీపీ నాయకులు

అరసవల్లి: జిల్లాలో గురువారం ఉదయం నుంచే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో పండగ వాతావరణం నెలకొంది. ఉదయం ఆరు గంటలకే పింఛన్ల పంపిణీ చేపట్టారు. నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్ అందించారు. శ్రీకాకుళం నగరంలోని అన్ని డివిజన్లలో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పంపిణీలో పాల్గొన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ శ్రీకాకుళం రూరల్, నగర పరిధిలోని పలు డివిజన్లలో నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర టీడీపీ ఇన్‌చార్జి మాదారపు వెంకటేష్, డివిజన్ ఇన్‌చార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

- **జి.సిగడాం:** నిద్దాం, ఆనందపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల జనసేన పార్టీ ఇన్‌చార్జి విశ్వక్షేన్, కూటమి నాయకులు కుమరాపు రవికుమార్, వజ్జపర్తి రఘురాం, మీసాల రవికుమార్, బూరాడ వెంకటరమణ, సాకేటి నాగరాజు, కామోజుల సీతారాం, కంచరాన సూరన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.
- **లావేరు:** అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) అన్నారు. గురువారం తామాడ, లక్ష్మీపురం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు.


లావేరు: తామాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఐ.తోటయ్యదొర, ఎచ్చెర్ల జనసేన కన్వీనర్ విశ్వక్షేన్, ఎంపీడీవో కొండలరావు, టీడీపీ నాయకులు ఆర్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

- **పొందూరు:** కనిమెట్ట గ్రామంలో గురువారం జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొని మాట్లాడారు. కూటమి నాయకులు తాడికొండ చంద్రశేఖర్ యాదవ్, కనిమెట్ట ఎంపీటీసీ కృష్ణారావు, మాజీ సర్పంచ్ అన్నెపు శ్రీనివాసరావు, కింతలి సర్పంచ్, ఎంపీటీసీలు పైడి రామప్రసాద్, కె.హనుమంతురావు ఎంపీడీవో సూర్యనారాయణ, ఈవోపీఆర్డీ సింహాచలం, ఏపీఎం శ్యామలరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఆమదాలవలస: కనుగులవలస గ్రామంలో టీడీపీ నాయకులు


గార: శ్రీకూర్మంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

పనులు వేగవంతం చేయండి: కలెక్టర్


పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం స్పోర్ట్స్: స్టేడియం పనులు వేగవంగం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియంను గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన మరింత వేగవంతం చేసేందుకు కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. నాణ్యతాపరమైన మెటీరియల్స్ వాడాలని, పనులో రాజీ పడొద్దన్నారు. భవనంలోని ప్లాస్టింగ్, బ్రిక్ వర్క్స్ జరుగుతుందని, స్టేడియంపై మరో అంతస్తు వేస్తారని డిఎస్‌డివో వివరించగా, ఈ పనులన్నీ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా స్టేడియంలోని మైదానం పనులు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీధర్, శిక్షకులు హరి, మణి ఉన్నారు.

ఎర్రన్న విద్యాసంకల్పంలో ఉచిత శిక్షణ ప్రారంభం


గ్రూప్-2 శిక్షణలో పాల్గొన్న యువత

అరసవల్లి: ఎర్రన్న విద్యా సంకల్పం పథ కంలో భాగంగా నగరంలోని కేంద్ర మాజీ మంత్రి, దివంగత కింజరాపు ఎర్ర న్నాయుడి పాత కార్యాలయంలో గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల కోసం 100 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ప్రిలిమనరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు, ఇటీవల నిర్వహించిన మాక్‌టెస్టులో ప్రతిభ కనబరచిన వారికి ఈ శిక్షణలో అవకాశం కల్పించారు. 90 మందికి ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని, యువత ఈ శిక్షణ ద్వారా లబ్ధిపొంది పరీక్షల్లో రాణించాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎచ్చెర్ల: ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును సిబ్బంది విన్నవించారు. గురుకుల పాఠశాలను గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థినులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి.. తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా చదువుకోవాలన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి, ఉపాధ్యాయులు గురుకుల పాఠశాలలోని సమస్యలను వివరించారు. గురుకుల పాఠశాలలో సిబ్బంది క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకున్నాయని, అయినా జీతాల నుంచి హెచ్‌ఆర్‌ఏ కట్ చేస్తున్నారని వివరించారు. పాఠశాల ఆవరణలో గడ్డి తొలగింపు యంత్రాన్ని కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలన్నారు. పాఠశాలలో విద్యుత్ దీపాల వెలుగునకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎచ్చెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసే పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విశ్వక్షేన్, కూటమి నేతలు మెండ రాజారావు, మూకళ్ల భాస్కరరావు, సంపతిరావు నాగేశ్వరరావు, వావిలపల్లి రామకృష్ణ, పైడి ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో నిత్యావసర సరుకుల ధరలు

కలెక్టరేట్: ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు మార్కెట్‌లో సామాన్య ప్రజలకు అందుబాటు ధరలలో స్పెషల్ కౌంటర్లు ప్రారంభించడం జరిగింది అధిక నాణ్యత గల కందిపప్పు, బియ్యం వినియోగదారులకు అందుబాటు ధరల్లో అందించడమే లక్ష్యమని జేసీ అన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతు బజార్లు, ఇతర షాపుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రత్యేక కౌంటర్లలో వస్తువుల నాణ్యత, ధరలను సూచించే బ్యానర్లను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. వినియోగదారులు నాణ్యత గల బియ్యం, కందిపప్పులనను నిర్దేశించిన కౌంటర్లలో కొనుగోలు చేసి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చింతామణి ట్రస్టు ఆర్థిక సాయం

కవిటి: గొండ్యాలపుట్టుగ గ్రామానికి చెందిన పేద విద్యార్థిని బి.ఝాన్సీకి చింతామణి ట్రస్టు వారు గురువారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఝాన్సీ చదువునిమిత్తం మూడేళ్లుగా ట్రస్టు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈఏడాది రూ.50 వేలును విద్యార్థి తల్లి మోహినికి కవిటిలో అందించారు. కార్యక్రమంలో బి.రమేష్, బి.వెంకటేశ్వరరావు, ఎ.మదు, పి.చంద్రశేఖర్, పి.లక్ష్మణమూర్తి, బి.రంగారావు, బి.రవి ఉన్నారు.

కేంద్ర మంత్రి దృష్టికి నియోజకవర్గ సమస్యలు


కేంద్ర మంత్రికి సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే అశోక్

సోంపేట: ఇచ్ఛాపురం నియోజ కవర్గంలో నెలకొన్న పలు సమస్యలు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయు డికి ఎమ్మెల్యే బెందాళం అశోక్ గురువారం వివరించారు. ఈ మేరకు ఢిల్లీలోని ఆయన కార్యా లయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. నియోజక వర్గంలో పలు రైల్వ హాల్ట్ లు, సాగునీటి ప్రాజెక్టులు, రహదారు లకు నిధులు విషయంలో వినతి పత్రం సమర్పించారు.

అభివృద్ధికి బాటలు వేద్దాం

జి.సిగడాం: గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి బాటలు వేద్దామని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పిలుపునిచ్చారు. వాండ్రంగి పంచాయతీ చీడిపేట వద్ద జి.సిగడాం, పొందూరు కూడలి బీటీ రహదారి వద్ద నిర్మాణం జరుగుతున్న కల్వర్టు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అభివృద్ధి అంటేనే తెలుగుదేశం ప్రభుత్వం, సంక్షేమమంటేనే ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అభివృద్ధి సంక్షేమం కలగలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉమ్మడి మండలాలు రహదారి వద్ద కల్వర్టు లేకపోవడంతో స్థానిక ప్రజలు, వాహనచోదకులు, ప్రయాణికులు, పాదచారులు నరకయాతన పడేవారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుడు బూరాడ వెంకటరమ, సాకేటి నాగరాజులతో పాటు పలువురు కూటమి నాయకులు గతంలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో మాట్లాడి గతంలో పనులు చేసి గుత్తేదారులనితో పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. తమ సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కు కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈయన వెంట నాయకులు టీవీ రమణ, విశ్వక్సేన్, కుమరాపు రవికుమార్, బొట్ట భాస్కరరావు, కంచరాన సూరన్నాయుడు, కామోజుల సీతారాం, ఎస్ నాగరాజు, జి.శ్రీనివాసరావు, పి.శేఖర్, బిఅప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి


వినతి పత్రాన్ని అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కంచిలి: జీఓ నెం 117 రద్దు చేయాలని యూటీఎఫ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీయూటీఎఫ్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు కంచిలి మండలం యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల ఎంఈఓ-1 శివరాం, ఎంఈవో-2 చిట్టిబాబు, ఎంపీడీవో నీరజ, తాహసీల్దార్‌కు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకత్వం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సుదర్శన్ బెహరా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళీ నాయక్, నల్లన రవి, కోశాకారి త్రినాథ్, కార్యవర్గ సభ్యులు వెంకటరావు, పురుషోత్తం, త్రిలోచన్, హేమసుందర్, నిరంజన్, భాస్కర్, ప్రసన్న ప్రదాన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సోంపేట: బిరుసువాడ ఫీడర్‌లో గురువారం ఉద యం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ జి.ప్రసాదరావు తెలిపారు. మరమ్మతు పనలు చేపట్టనుండడంతో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

- **ఇచ్ఛాపురం:** 132 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతులు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఇచ్ఛాపురం మున్సిపాల్టీ, మండలంతోపాటు కవిటి, కంచిలి మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు గురువారం ఈఈ జి.ప్రసా దరావు ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయానికి విని యోగదారులు సహకరించాలని తెలిపారు.

గొడుగుల పంపిణీ



గొడుగులు అందిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: ఏలియన్స్ క్లబ్ మిత్ర ఆధ్వర్యంలో గురువారం తోపుడు బండ్లు, ఫుట్‌పాత్ పై ఆధారపడి చిరు వ్యాపారం చేస్తున్న నిరుపేద వర్తకులకు పెద్ద సైజు గొడుగులు పంపిణీ చేశారు. శ్రీకాకుళం నగరంలో డీసీసీబీ కాలనీ జంక్షన్, చిన్నబజార్, జీటీ రోడ్డు ప్రాంతాల్లో ఎండకు ఎండుతూ, వానకి తడుస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్న వారికి అందచేశారు. పెద్ద సైజు గొడుగులు ద్వారా కొంతవరకు ఉపశమనం కలుగుతుందని ఏలియన్స్ క్లబ్ మిత్ర బృందం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. క్లబ్ ప్రతినిధులు తమ సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని స్థానికులు కొనియాడారు. కార్యక్రమంలో ఏలియన్స్ క్లబ్ మిత్ర ప్రెసిడెంట్ పొట్నూరు సూర్య ప్రకాశరావు, సెక్రటరీ పీవీ కృష్ణారావు, ఎస్.త్రినాథరావు, సీనియర్ జర్నలిస్టు బీర్లంగి రామ్మోహన్, మన్మధరావు, ఇప్పిలి శ్రీనివాసరావు, కింతలి దాలిశెట్టి ఎ.నాగేశ్వరరావు, కాశీ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నాగేంద్ర బాధ్యతలు


నాగేంద్రను అభినందిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

సరుబుజ్జిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా అర్థశాస్త్ర అధ్యాపకులైన మాడుగుల నాగేంద్ర బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన రాబిల్లి భూషణరావు బుధవారం ఉద్యోగ విరమణ చేయగా.. ఆగస్టు 1 నుంచి ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా నాగేంద్ర బాధ్యతలు స్వీకరించారు. నాగేంద్ర గతేడాది ఉద్యోగన్నతిలో భాగంగా సరుబుజ్జిలిలో చేరగా.. నేడు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగేంద్రను అధ్యాపకులు, అభినందనలు తెలిపారు.

పొలంబడిపై శిక్షణ

కలెక్టరేట్: జిల్లాలో సాగవుతున్న వివిధ పంటలు పరిస్థితి, తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు, ఎరువుల సరఫరా, వివిధ ఉపకరణాల గురించి వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు జిల్లా వ్యవసాయధికారి కె.శ్రీధర్ తమ కార్యాలయంలో శిక్షణ, అవగాహన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సంవత్సరం చేపడుతున్న 'పొలం బడి - సేంద్రీయ ధ్రువీకరణ' విధి విధానాలు, పొలంబడిలో చేయవలసిన కార్యక్రమాలను గురించి చర్చించారు. ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కౌలు రైతుల వివరాలను సంబంధిత బ్యాంకులకు అందజేసి వారికి పంట రుణాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులకు పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో డాక్ట ఉదయబాబు, చిట్టిబాబు, నీలవేణి, శ్రీనివాస్, అనూష, రేవతి, తదితరులు హాజరయ్యారు.